వీలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 31 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-





# నిధుల వరద

**రాబోయే మేడారం మహా జాతరకు రూ.150 కోట్ల కేటాయింపు**

**వీటిలో ఐదు కీలక శాఖలకు రూ.90.87 కోట్ల నిధులు**

**ఈ సారి ఐదు నెలల ముందే నిధులు విడుదల**

**పారదర్శకంగా, శాశ్వత, నాణ్యతతో పనులు చేపట్టేందుకు అవకాశం**

**2024 జాతరకంటే రూ.45 కోట్లు నిధులు అదనం**

**జనవరి 28నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మహాజాతర**

**కోటిన్నర మందికి పైగా భక్తులు వస్తారని అంచనా**

## తరిగొప్పుల మహేందం ప్రజాపతి హర్షం

ప్రజా స్వేచ్ఛ వరంగల్ :

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను కేటాయించింది. వీటిలో కీలకమైన పంచాయతీరాజ్, ఆర్అండ్బీ, ఇరిగేషన్, గిరిజన సంక్షేమశాఖ, ఆర్డబ్ల్యుఎస(పారిశుధ్యం) శాఖలకే రూ.90.87కోట్ల నిధులు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి నాలుగురోజుల పాటు జరిగే మహాజాతరకు కోటిన్నర మందికి పైగా భక్తులు పాల్గొంటారనే అంచనాలతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్రశాంతంగా తల్లులను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయింపులు చేసింది. ఐదు నెలల ముందే నిధులు విడుదల కావటంతో నాణ్యతతో పనులు నిర్వహించేలా అధికారయంత్రాంగం దృష్టి పెట్టే అవకాశం ఉంది. పదేళ్ల తరువాత భారీ మొత్తంలో నిధులు కేటాయింపులు చేయటంతో హర్షం వ్యక్తం అవుతోంది.

**రూ.150 కోట్లు కేటాయింపు...**

మేడారం మహాజాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పా టు మహాజాతరను నిర్వహించనున్నా రు. తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీసగడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రకృతి దైవాలైన సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు రానున్నారు. 2026 మహాజాతరకు సుమారు కోటిన్నర మందికి పై గా భక్తులు పాల్గొంటారనే అంచనాలతో శాశ్వత నిర్మాణాలతో పాటు రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర అభివృద్ధికి పనులకు ప్రభుత్వం నిధుల కేటాయింపులు చేసింది. వీటిలో మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్శాఖకు అత్యధికంగా రూ.51.30కోట్ల నిధులు కేటాయించారు. ఆర్అండ్బీ శాఖకు రూ.9.95కోట్లు, నీటిపారుదలశాఖకు రూ.5.90కోట్లు, గిరిజన సంక్షేమశాఖ(ఇంజనీరింగ్ విభాగం)కు రూ.8.57కోట్లు, ఆర్డబ్ల్యుఎస్, పారిశుధ్యం కోసం రూ.15.15కోట్ల నిధులు కేటాయించారు. వివిధ అభివృద్ధి పనులకే రూ.90.87కోట్లు కేటాయించారు. అలాగే మిగతా 15శాఖలకు 59.13కోట్లు కేటాయించారు. ఇందులో ప్రధానంగా జిల్లా పంచాయతీ అధికారికి రూ.11.62కోట్లు అత్యధికంగా కేటాయించగా, పోలీసశాఖకు రూ.14.50కోట్లు, రెవెన్యూశాఖకు రూ.14.38కోట్లు, దేవాదాయశాఖకు రూ.1.75కోట్లు కేటాయించారు. కాగా, జాతరలో ఈసారి భక్తులు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత జాతర కంటే మరింత విస్తృతంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. భారీగా సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర వైద్య సేవ కేంద్రాలు, ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్లు, ఉచిత బస్సులు సంఖ్య పెంచటం, తాత్కాలిక వసతి గృహాలను ఏర్పాటు చేయటం వంటి అదనపు సౌకర్యాలు కల్పించేలా అధికారులు దృష్టి పెట్టారు. మొత్తంగా రికార్డు స్థాయిలో మేడారం జాతరకు ఈసారి రూ.150కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. తెలంగాణ ఏర్పడిన తరువాత తొలిసారిగా 2016లో జరిగిన మేడారం మహాజాతరకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.150.50కోట్లు కేటాయించింది.

**మహాజాతరకు భారీ నజరానా**

కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం మహాజాతరపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సీఎం రేవంత్రెడ్డికి సమ్మక్క, సారలమ్మల సెంటిమెంట్ ఉండటంతో మహాజాతర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. 2023 ఫిబ్రవరి 6వ తేదీన హత్ సే హత్ జోడో యాత్రను రేవంత్రెడ్డి మేడారం నుంచే ప్రారంభించి సక్సెస్ అయ్యారు. అదే సెంటిమెంట్తో తల్లుల జాతర అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

2024లో ఫిబ్రవరిలో జరిగిన మహాజాతరకు రెండు నెలల సమయమే ఉన్నప్పటికీ రూ.105కోట్లు ఇవ్వగా, తాజాగా ఐదు నెలల ముందే మహాజాతర కోసం రూ.150కోట్లు కేటాయించారు. ప్రధానంగా తెలంగాణ ఏర్పడిన తరువాత మేడారం జాతర అభివృద్ధికి పాలకులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. 2014, జూన్ 2న స్వరాష్ట్రం సిద్ధించినప్పటి, తొలి జాతరను మాత్రం 2016 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. 2016లో భారీ స్థాయిలో మేడారం జాతరకు రూ.150.50కోట్లు కేటాయించింది. స్వరాష్ట్రంలో భారీగా నిధులు కేటాయించి, గిరిజన జాతర వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సంకల్పించింది. దీంతో మేడారం భక్తుల్లో ఆనందం వ్యక్తమైంది. అయితే 2018 జాతర కోసం అధికారులు రూ.175కోట్లతో మొదటి ప్రతిపాదనలు పంపించారు. కానీ, రూ.85.55కోట్లు మాత్రమే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది. దీంతో రెండేళ్లకే మేడారం జాతరకు రూ.69.95కోట్ల కోత పడింది. ఆ తరువాత 2020లో జరిగిన మేడారం జాతర కోసం అధికారులు రూ.128కోట్లతో ప్రతిపాదనలు పంపిస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.75కోట్లు మాత్రమే కేటాయించింది.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com


# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 31 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

- ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు

న్యూఢిల్లీ,
ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్ సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం-మిగతా 3 లో





## హైదరాబాద్ అభివృద్ధికి ఏందరో కృషి

### అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్
రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా -మిగతా 3 లో



## 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

- పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. పదవి ఊస్టే !
- తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం
- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన


న్యూఢిల్లీ,
తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి -మిగతా 3 లో

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలు శిక్ష , రూ.కోటి వరకు జరిమానా
- ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికి అదే శిక్ష

న్యూఢిల్లీ
ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ఆగడాలకు చెక్ పెడుతూ కేంద్రం తీసుకువచ్చిన 'ది ప్రమేషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025' బిల్లుకు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. కేంద్ర ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో బుధవారంనాడు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. బెట్టింగ్ యాప్‌లకు కొంతమంది బానిస అవుతుండటం, -మిగతా 3 లో





## ఫలించిన తెలంగాణ ఏంపీల పోరాటం

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఏంపీలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,
రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేస్తామని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్ మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా -మిగతా 3 లో


## కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

### కేసీఆర్ పాలనలో ఇంతటి దైన్యం ఏనాడూ రాలే




- ఎరువుల కోసం మళ్లీ క్యూలు కట్టారు
- కాంగ్రెస్ చరిత్రలో రైతులను ఆదుకున్న దాఖలా లేదు
- ఈ దురవస్థలపై రైతన్నలు బాగా ఆలోచించాలి
- మీడియాతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదని.. మరి ఈ పరిస్థితి రాష్ట్రంలో ఎందుకు వచ్చిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కోరుతున్నానన్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండునెలలుగా తెలంగాణలో ఊరు, ఏ పల్లె చూసినా తండోపతండాలుగా రైతులు, వారి కుటుంబ సభ్యులు ఎక్కడికక్కడ అవస్థలు పడుతున్న పరిస్థితి, దయనీయమైన పరిస్థితి దేశం, రాష్ట్రం మొత్తం చూస్తున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి -మిగతా 3 లో




## పిఠాపురం మహిళలకు పవన్ కానుక

- శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీవ్రతాలు
- పదివేలమంది ఆడపడచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణి

అమరావతి,ఆగష్టు20
శ్రావణమాసంలోని చివరి శుక్రవారం సందర్భంగా పిఠాపురం మహిళలకు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కానుక ప్రకటించారు. 10 వేల మంది ఆడపడుచులకు పసుపు, కుంకుమ, చీరలు పంపిణీ చేయాలని ఆయన నిర్ణయించారు. పిఠాపురంలోని శ్రీ పాదగయ క్షేత్రంలోని ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక -మిగతా 3 లో

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

### దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంపు




హైదరాబాద్,
తెలంగాణలో మద్యం దుకాణాల ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుకు ఆబ్కారీ శాఖ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే, దరఖాస్తుల ఫీజు కూడా భారీగా పెంచేసింది. దరఖాస్తు పీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచినట్లు- పేర్కొంది. వచ్చే రెండేండ్ల కాల పరిమితి 2025 డిసెంబర్ నుంచి 27 నవంబర్ వరకుకి కి -మిగతా 3 లో

## యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలసి ఉద్యమిస్తాం
- బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక

హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల -మిగతా 3 లో



## మేడారం మహ జాతర నిర్వహణకు నిధులు మంజూరు

### రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ



హైదరాబాద్,
మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు -మిగతా 3 లో

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తాపై దాడి..

## గట్టిగా చెంపదెబ్బ కొట్టి.. జుట్టు పీకేశాడు



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఢిల్లీ సీఎం రేఖా గుప్తా పై దాడి జరిగింది. సీఎం నివాసంలో జన్ సున్వాయి కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో ఆ అటాక్ జరిగింది. తన సమస్యను చెప్పుకునేందుకు వచ్చిన ఓ వ్యక్తి సీఎం రేఖా గుప్తాపై అకస్మాత్తుగా దాడి చేశాడు. ఆ వ్యక్తి 30 ఏళ్ల ఉంటాడని బీజేపీ నేతలు చెబుతున్నారు. సీఎంపై దాడి చేసిన వ్యక్తిని.. అక్కడ ఉన్న సీఎం సిబ్బంది తక్షణమే అదుపులోకి తీసుకున్నారు. పబ్లిక్ మీటింగ్‌లో సమస్య చెప్పుకునేందుకు వచ్చిన వ్యక్తి ఎందుకు దాడికి పాల్పడ్డారన్న కోణంలో విచారణ నిర్వహిస్తున్నారు. గట్టిగా రెండు సార్లు ఆమె చెంపపై కొట్టినట్లు తెలుస్తోంది. జుట్టు పట్టుకుని మరీ బాదినట్లు చెబుతున్నారు. జుట్టు పట్టి పీకడంతో.. తలకు గాయాలైనట్లు తెలుస్తోంది.దాడి తర్వాత హుటాహుటిన సీఎంను ఆస్పత్రికి తరలించారు. ఢిల్లీలోని టాప్ ఆఫీసర్లు.. సీఎం ఇంటికి రక్షణ కల్పించేందుకు వెళ్లారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు.. సీఎం రేఖా గుప్తా నేరుగా ప్రజలతో దర్బార్ నిర్వహిస్తారు. ప్రతి వారం జరిగే జన్‌సున్వాయి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను విన్నపం చేసుకుంటారు. సీనియర్ బీజేపీ నేత హరీశ్ ఖురానా మాట్లాడుతూ.. ఓ వ్యక్తి సీఎంపై దాడి చేశాడని, ప్రస్తుతం డాక్టర్లు సీఎంకు చికిత్స చేస్తున్నారని, ఆ దాడిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. రాజకీయ దురుద్దేశంతో ఆ దాడి చేశారా అన్న కోణంలో విచారణ జరపాలన్నారు. సీఎంను చెంపదెబ్బ కొట్టిన వ్యక్తి, ఆమె జుట్టును కూడా లాగేసినట్లు ఖురానా తెలిపారు. దీంట్లో రాజకీయ కుట్ర ఉన్నట్లు బీజేపీ ఆరోపించింది. సీఎం రేఖా గుప్తా నిర్వహిస్తున్న గ్రౌండ్‌వర్క్ కార్యక్రమాలను ప్రత్యర్థులు తట్టుకోలేకపోతున్నారని ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా తెలిపారు. దాడి వెనుక కారణాలను తెలుసుకోవాలన్నారు.

# ఢిల్లీలో 50 స్కూళ్లకు బాంబు బెదిరింపులు..

## దర్యాప్తు చేపట్టిన పోలీసులు





**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఢిల్లీలో మళ్లీ స్కూళ్ల కు బెదిరింపులు వచ్చాయి.బుధవారం సుమారు 50 స్కూళ్లకు మెయిల్ బెదిరింపు చేశారు. పోలీసులు దీన్ని ధ్రువీకరించారు. టెర్రరైజర్స్ 111 అనే గ్రూపు వివిధ స్కూళ్లకు మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. డీఏవీ పబ్లిక్ స్కూల్, ఫెయిత్ అకాడమీ, డూన్ పబ్లిక్ స్కూల్, సర్వోదయ విద్యాలయతో పాటు ఇతర స్కూళ్ల బెదిరింపులు వచ్చాయి. 25 వేల డాలర్లు ఇవ్వాలంటూ ఆ బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.క్రిప్టోకరెన్సీ రూపంలో 5వేల డాలర్లు ఇవ్వాలంటూ అదే గ్రూపు ఆగస్టు 18వ తేదీన బాంబు బెదిరింపులకు పాల్పడింది. ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటర్స్‌కు బెదిరింపు గ్యాంగ్ బల్క్ మెయిల్ పంపింది. ఐటీ సిస్టమ్స్‌ను ఉల్లంఘించినట్లు తెలిపారు. స్కూల్ ఆవరణల్లో 48 గంటల్లోగా బాంబులు పేల్చుతామని మెయిల్‌లో పేర్కొన్నారు. మేం టెర్రరైజర్స్ 111 గ్రూపుకు చెందినవాళ్లమని, మీ బిల్డింగ్‌లో పేలుడు పదార్థాలు అమర్చామని, క్లాస్‌రూమ్‌లూ.. ఆడిటోరియంలు, స్టాఫ్ రూమ్‌లు, స్కూల్ బస్సులను శక్తివంతమైన సీ4 బాంబులతో పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్‌లో పేర్కొన్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో వరుసగా రెండు భూకంపాలు..

## -భయాందోళనలో చంబా ప్రజలు




**హిమాచల్ ప్రదేశ్ ప్రజా స్వేచ్ఛ**

హిమాచల్ ప్రదేశ్‌లో బుధవారం తెల్లవారుజామున వరుసగా రెండు భూకంపాలు వణికించాయి. చంబా జిల్లాలో బుధవారం తెల్లవారుజామున సుమారు 3.27 గంటలకు మొదటి భూకంపం వచ్చింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 3.3గా నమోదైంది. భూకంప కేంద్రాన్ని 20 కిలోమీటర్ల లోతులో గుర్తించారు.మొదటి భూకంపం వచ్చిన గంట వ్యవధిలోనే రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతతో మరో భూకంపం వచ్చింది. దీని భూకంప కేంద్రాన్ని 10 కి.మీ. లోతులో గుర్తించారు. అయితే వరుసగా రెండు భూకంపాలు రావడంతో చంబా జిల్లాలోని ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. కాగా ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.

# రష్యాపై వత్తిడి తెచ్చేందుకే ఇండియాపై టారిఫ్ మోత




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

రష్యాపై వత్తిడి తెచ్చేందుకే ఇండియాపై టారిఫ్ మోత మోగించినట్లు అమెరికా శ్వేతసౌధం తెలిపింది. భారతీయ ఉత్పత్తులపై ట్రంప్ సర్కార్ 50 శాతం దిగుమతి సుంకాన్ని విధిస్తున్న విషయం తెలిసిందే. ఉక్రెయిన్ యుద్ధం విషయంలోనూ రష్యాపై వత్తిడి తెచ్చేందుకు ఇతర దేశాలపై అదనపు టారిఫ్‌లు విధించినట్లు వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లివిట్ పేర్కొన్నారు. రష్యాపై వత్తిడి తేవాలన్న ఉద్దేశంతోనే అదనపు సుంకాలు విధించినట్లు మీడియా సమావేశంలో ఆమె వెల్లడించారు.ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపేందుకు అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేశారని, ఆయన ఎన్నో చర్యలు తీసుకున్నారని, ఇండియాపై టారిఫ్ విధించారని, ఇతర దేశాలపై కూడా చర్యలు తీసుకున్నారని, ఈ యుద్ధం ఆగిపోవాలని ఆయన క్లియర్‌గా ఉన్నారని ఆమె తెలిపారు. వీలైనంత త్వరగా శాంతి స్థాపన చేయాలని ట్రంప్ ఆశిస్తున్నారని వైట్‌హౌజ్ ప్రెస్ సెక్రటరీ లివిట్ తెలిపారు. యురోపియన్ దేశాలు, నాటో జనరల్ సెక్రటరీ కూడా యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు ఆమె చెప్పారు. రష్యా, ఉక్రెయిన్ దేశాధినేతలు చర్చల ద్వారా ఆ సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పుతిన్, జెలెన్స్కీ మధ్య వీలైనంత త్వరలో చర్చలు ఉంటాయన్నారు.

# ఐరాస వేదికగా పాకిస్థాన్‌పై భారత్ ఫైర్

## 1971 నుంచి అదే దుర్మార్గపు ధోరణి..




**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి వేదికగా దాయాది పాకిస్థాన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. మహిళలపై లైంగిక హింస విషయంలో పాకిస్థాన్ సిగ్గుమాలిన రికార్డును కలిగి ఉందని, అలాంటి దేశం మానవ హక్కుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించింది. ఇరుదేశాల నడుమ సంఘర్షణ ప్రాంతాల్లో లైంగిక హింస బాధితులకు సహాయంపై జరిగిన చర్చలో పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ అనవసరంగా కశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో భారత్ ధీటుగా బదులిచ్చింది.భారత శాశ్వత ప్రతినిధి బృందం తరఫున ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ మాట్లాడుతూ.. 1971 బంగ్లాదేశ్ విమోచన యుద్ధ సమయంలో పాకిస్థాన్ సైన్యం మహిళలపై జరిపిన అఘాయిత్యాలను గుర్తుచేశారు. '1971లో తూర్పు పాకిస్థాన్‌లో పాక్ సైన్యం మహిళలపై జరిపిన ఘోరమైన లైంగిక నేరాలు చరిత్రలో ఒక సిగ్గుచేటు అయిన రికార్డు. దాదాపు నాలుగు లక్షల మంది మహిళలు వారి అరాచకాలకు బలయ్యారు' అని అన్నారు. ఆనాటి దుర్మార్గపు ధోరణి నేటికీ పాకిస్థాన్‌లో శిక్షార్హమైన రీతిలో నిరాటంకంగా కొనసాగుతోందని ఎల్డోస్ ఆరోపించారు. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారే నేడు న్యాయం గురించి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉందన్నారు. వారి ద్వంద్వ నీతి, కపటత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయని పున్నూస్ ఎద్దేవా చేశారు. పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, బాలికలపై కిడ్నాప్‌లు, బలవంతపు మత మార్పిడులు, లైంగిక హింస, గృహ హింస వంటివి నిరంతరం జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంఘం నివేదికలే ధ్రువీకరిస్తున్నాయని ఎల్డోస్ చెప్పారు. బలూచిస్థాన్‌లో మహిళల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా 'ఔరత్ మార్చ్'లో పాల్గొన్న వారిని సైతం బలవంతంగా మాయం చేయడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఘటనలను ఐరాస నివేదికలు ప్రస్తావించాయని ఎల్డోస్ పున్నూస్ సభ దృష్టికి తెచ్చారు. మానవ హక్కులపై కబుర్లు చెప్పే పాకిస్థాన్ ముందుగా ఆ దేశంలో మహిళలు, మైనారిటీల భద్రతపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# అనర్హులను తొలగించండి

## రేషన్ కార్డులపై రాష్ట్రాలకు కేంద్రం సూచన



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ వంటి ప్రయోజనాలు పొందేందుకు అనర్హులైన రేషన్ కార్డు హోల్డర్ల జాబితాను కేంద్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా రూపొందించింది. రేషన్ కార్డులు ఉన్న పన్ను చెల్లింపుదారులు, నాలుగు చక్రాల వాహన యజమానులు, కంపెనీల డైరెక్టర్లను ఈ జాబితాలో చేర్చారని తెలిసింది. రేషన్ కార్డులు ఉన్న వారి వివరాలతో ఐటీ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (డైరెక్టర్లు), రోడ్డు రవాణా–రహదారుల మంత్రిత్వ శాఖ ( నాలుగు చక్రాల వాహన యజమానులు) వంటి ప్రభుత్వ విభాగాల డేటాబేస్‌ను సరిపోల్చి ఈ జాబితాను రూపొందించారు. ఆహార, ప్రజా పంపిణీ విభాగం జరిపిన క్రాస్–వెరిఫికేషన్ కసరత్తులో 94.71 లక్షల మంది పన్ను చెల్లింపుదారులు, 17.51 లక్షల మంది నాలుగు చక్రాల వాహన యజమానులు, 5.31 లక్షల మంది కంపెనీ డైరెక్టర్లకు రేషన్ కార్డులు ఉన్నాయని తేలింది. మొత్తంమీద రేషన్ కార్డులున్న 1.17 కోట్ల మంది జాతీయ ఆహార భద్రతా చట్టం కింద ఉచితంగా ఆహార ధాన్యాలను పొందేందుకు అనర్హులని అధికారులు తేల్చారు. ఈ జాబితా ఆధారంగా అవసరమైన క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి సెప్టెంబర్ 30వ తేదీ నాటికి అనర్హులను తొలగించాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. అనర్హులను తొలగిస్తే వెయిటింగ్ లిస్టులో ఉన్న అర్హులు రేషన్ కార్డులు పొందేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నాటికి దేశవ్యాప్తంగా 19.17 కోట్ల రేషన్ కార్డులు జారీ అయ్యాయి. దీంతో 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తం లబ్దిదారుల సంఖ్య 76.10 కోట్లకు చేరింది. నిబంధనల ప్రకారం ప్రభుత్వోద్యోగులు, వార్షిక ఆదాయం లక్ష రూపాయలు అంతకంటే ఎక్కువ ఉన్న కుటుంబాలు, నాలుగు చక్రాల వాహన యజమానులు, పన్ను చెల్లింపుదారులు ఉచిత ఆహార ధాన్యాలు పొందేందుకు అనర్హులు. రేషన్ కార్డ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఆర్‌సీఎంఎస్) డేటాబేస్‌లో వ్యత్యాసాలకు సంబంధించి గతంలో ఇచ్చిన ఆదేశాలను పునరుద్ఘాటిస్తూ కేంద్ర ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్ర పాలిత ప్రాంతాల సలహాదారులకు లేఖలు రాశారు.

# సుప్రీంలో బెంగాల్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ !


## స్కూల్ అప్పాయింట్‌మెంట్ల రివ్యూ పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

సుప్రీం కోర్టులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. దాదాపు 24వేల స్కూల్ అప్పాయింట్‌మెంట్ల రద్దుకు వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాఖలు చేసిన రివ్యూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ స్కూళ్ళలో దాదాపుగా 24వేల టీచర్లు, బోధనేతర సిబ్బంది నియామకాలను కొట్టివేస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 3న సుప్రీం తీర్పు ఇచ్చింది. ఆ తీర్పుకు వ్యతిరేకంగా దాఖలైన పలు రివ్యూ పిటిషన్లను జస్టిస్ సంజరు కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన బెంచ్ ఈనెల 5న తోసిపుచ్చుతూ ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు మంగళవారం బహిర్గతం చేశారు. మొత్తంగా ఈ విషయాన్నంతా తిరిగి విచారించాలని రివ్యూ పిటిషన్లు కోరుతున్నాయి. కానీ సంబంధిత అంశాలన్నీ ఇప్పటికే పరిశీలించి నందున, సమగ్రంగానే అన్నీ పరిష్కరించి నందున ఇప్పుడు మళ్లీ ఆ అంశాన్ని విచారించలే మని బెంచ్ స్పష్టం చేసింది. అన్ని కోణాల్లోనూ అన్ని అంశాలను పరిశీలించిన మీదట, అందరి వాదనలు విస్తృతంగా విన్న తర్వాతనే ఉత్తర్వులు జారీ చేశామని కోర్టు పేర్కొంది.

# అగ్ని-5' పరీక్ష విజయవంతం



**న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛ**

మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని–5'ని భారత్ బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఈ విషయాన్ని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఒడిషాలోని చాందీపుర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి నిర్వహించిన ఈ ప్రయోగం.. అన్ని సాంకేతిక, కార్యాచరణ ప్రమాణాలను అందుకున్నట్లు తెలిపింది 'స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్' ఆధ్వర్యంలో ఈ పరీక్ష జరిగినట్లు తెలిపింది. 5 వేల కిలోమీటర్ల వరకూ అగ్ని లక్ష్యాలను ఛేధింగలదని తెలిపింది. కాగా, చివరిసారిగా గతేడాది మార్చి 11న 'మిషన్ దివ్యాస్త్ర' పేరుతో.. బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యంతో రూపొందించిన 'అగ్ని–5' క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ అధునాతన క్షిపణిని 'మల్టీపుల్ ఇండిపెండెంట్ టార్గెటబుల్ రీ–ఎంట్రీ వెహికల్ సాంకేతికతతో అభివద్ధి చేశారు. దీనిద్వారా ఒకే క్షిపణి సాయంతో అనేక వార్‌హెడ్లను వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

(మొదటి తరువాయి)

వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ-నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు 400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నెరవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్డెక్కారు

(మొదటి తరువాయి)

చిల్ల రాజకీయాలు చేయడం తెలుసు. బురదజల్లడం తెలుసు. కానీ, పనికివచ్చే ఒక్క పని చేతకాదని స్పష్టంగా తేలిపోయింది. చాతకాని కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వల్ల రైతులు ఒక బస్తా ఎరువు దొరక్క ఆగమాగమవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తున్నది. చివరికి పంట అమ్ముకోవాలి.. పంట కొనాలే ప్రభుత్వం అంటే రైతులు అధికారుల కాళ్లపై పడే దుస్థితి ఉందన్నారు. నేడు ఎరువుల బస్తాల కోసం కూడా ఎక్కడికక్కడ రైతులు కాళ్లావేళ్లపడి అధికారులను బతిమిలాడుకునే పరిస్థితి కనిపిస్తున్నది. అధికారుల కాళ్లు పట్టుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి కనిపిస్తున్నదని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ చరిత్ర ఎన్నడూ కూడా రైతుల విషయంలో సానుకూలమైన చరిత్ర కాదు. రైతులకు మేలు చేసే చరిత్ర కాదు. ఇవాళ మళ్లీ ఒకసారి ఆనాటి రోజులు తెస్తామని హామీ ఇచ్చిందో కాంగ్రెస్ పార్టీ.. దానికి అనుగుణంగానే.. ఆనాడు అర్ధరాత్రి బాయికాడ పండుకునే దుస్థితి ఉండెనో.. ఇవాళ మరోసారి చివరి మహిళా రైతు ఎరువుల దుకాణం వద్ద పడుకునే దుస్థితి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం మూలాన కనిపిస్తున్నది. కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలో ఆరు నెలల ముందే బఫర్ స్టాక్ తెప్పించి ఎక్కడికక్కడ గోదాములను సీజన్ మొదలుకాక ముందే నింపి పెట్టేది. భారత్‌లో ఎక్కడ యూరియా దొరికినా అక్కడి నుంచి తెప్పించి.. రైతుల కడుపులో చల్లకదలకుండా కూర్చునే విధంగా.. ఇంటికే ఎరువుల బస్తాలు పంపిన పరిస్థితిని కేసీఆర్ పాలనలో చూశాం. 4లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం ఉన్నది మేం బాధ్యతలు చేపట్టిననాడు. రైతులకు మేలు జరగాలని 24లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి సంవత్సరం, సంవత్సరన్నర లోపే తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని కెటిఆర్ గుర్తు చేశారు. గోదాములు ఉన్నా, రైతువేదికలున్నా, కష్టపడే రైతులు ఉన్నా.. కేసీఆర్ కష్టపడి చేయించిన మిషన్ కాకతీయ చెరువులు, అద్భుతంగా కట్టిన కాళేశ్వరంతో సహా ప్రాజెక్టులు కళకళలాడుతున్నా.. కానీ, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం సీజన్ మొదలైనా దున్నపోతుపై వానపడ్డట్లుగా ఉన్నది. కనీసం ప్లానింగ్ లేదు. సమీక్ష లేదు, సన్నద్ధ లేదు. ఎక్కడ ఆలోచన, ప్రణాళిక లేదు. ప్రణాళిక, అనుభవ రాహిత్యం, పరిపాలన చేతగానితనం, ఇతర అంశాలపై దృష్టిపెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో రైతులు అవస్థలు పడుతున్నరు. ఒక్కటంటే ఒక్కరోజు ముఖ్యమంత్రి వ్యవసాయంపై, ఎరువులపై సమీక్ష చేయలేదు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది లేదు. పేరుకు రాహుల్ గాంధీనికి కలిసేందుకు వెళ్లి.. ఏదో కాగితం ఇచ్చి రావడం కాదు. సీనియస్‌గా, సిన్సియర్‌గా ఇక్కడ ఏ పరిస్థితి ఉంది? ఎట్లా వ్యవసాయ విస్తరణ కేసీఆర్ హయాంలో జరిగింది? దానికి అనుగుణంగా ఎంత ఎరువు కావాలనే ఇండెంట్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వెళ్లలేదు. ముందస్తు ప్రణాళిక తయారు చేయలేదు. దాని ఫలితంగానే రాష్ట్రంలో ఎరువుల కొరత కనిపిస్తుంది. కేసీఆర్ ఉన్న పదేళ్లు ఎన్నడూ లైన్లు లేవు. ఎరువుల కోసం కొట్లాడుకునే పరిస్థితి లేదు. పోలీసులను పెట్టి ఎరువులు పంచే దుస్థితి ఎన్నడూ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో రాష్ట్రంలోని రైతన్నలు ఆలోచించాలని కేటీఆర్ కోరారు.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు టెండర్లు

(మొదటి తరువాయి)

సంబంధించి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల లైసెన్సులను ఎంపిక చేయనుంది. మద్యం దుకాణాల కేటాయింపులో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించనుంది. మద్యం దుకాణాలకు 6 శ్లాబ్‌లలో ఎక్సైజ్‌శాఖ లైసెన్స్‌లు జారీ చేయనుంది.

## పిఠాపురం మహిళలకు పవన్ కానుక

(మొదటి తరువాయి)



అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు ఏర్పాట్లు చేశారు. 22వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ఈ వరలక్ష్మీ వ్రతాలు ప్రారంభం కానున్నాయి. మొత్తం 5 విడతలుగా వరలక్ష్మీ వ్రతాలు నిర్వహిస్తారు. ఒక్కో బ్యాచ్‌కు ఒక్కో అమ్మవారి పేరున అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని నామకరణం చేశారు. ఉదయం 5 గంటల నుంచి 12.30 గంటల వరకు బ్యాచ్‌ల వారీగా వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత వచ్చే ఆడపడుచులకు కూడా పసుపు, కుంకుమ, చీరలను కానుకగా అందిస్తారు. మొత్తం 10 వేల మంది ఆడపడుచులకు చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన కూపన్ల పంపిణీ గురువారం నుంచి ప్రారంభమవుతుంది. కూపన్లపై సమయం ముద్రించి ఉంటు-ంది. ఆ సమయానుసారం వ్రతానికి ఏర్పాట్లు- చేసుకోవాలని మహిళలకు సూచించారు. చీరలను దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు పంపిణీ చేయనున్నారు.

## యూరియా కొరత తీర్చండి

(మొదటి తరువాయి)

చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

## మేడారం మహా జాతర నిర్వహణకు నిధులు మంజూరు

(మొదటి తరువాయి)

ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

(మొదటి తరువాయి)

చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిస్తామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

## 30 రోజులు జైల్లో ఉంటే పదవులు గోవిందా

(మొదటి తరువాయి)

తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమయంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్లు శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

## ఆన్లైన్ గేమింగ్ యాప్స్ కు బిగ్ షాక్..

(మొదటి తరువాయి)

మనీలాండరింగ్, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లు తీసుకువచ్చింది. బిల్లుపై అశ్వని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ-స్పోర్ట్స్‌కి అధికారిక గుర్తింపు, అలాగే శిక్షణా కేంద్రాలు, అకాడమీలు, పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందన్నారు. సోషల్, విద్యా గేమ్స్ అభివృద్ధికి కేంద్రం మద్దతు తెలుపుతోందని, తద్వారా భారతీయ విలువలతో గేమ్స్ ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ప్రకటనలు, లావాదేవీలు నిషేధం - బ్యాంకులు, పేమెంట్ సిస్టమ్స్ బ్లాక్ చేస్తారు. కేంద్ర స్థాయిలో ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఏర్పాటుకు సంసిద్ధత. నిబంధనల ఉల్లంఘనకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. డిజిటల్ ఇండియాలో సమతుల్యత, వినూత్నతకు ప్రోత్సాహం, సమాజ రక్షణకు ఈ బిల్లు పాటుపడుతుందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల జైలు కానీ రూ.కోటి జరిమానా కానీ, రెండూకానీ విధించాలని బిల్లులో ప్రతిపాదించారు. ఈ గేమ్స్‌కు సంబంధించి అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకుంటే గరిష్టంగా రెండేళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్న వారికి గరిష్టంగా మూడేళ్ల జైలు, రూ. కోటి జరిమానా ఉంటుంది.

## ఫలించిన తెలంగాణ ఏంపీల పోరాటం

(మొదటి తరువాయి)



కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# అసలు సిసలు ఎన్నిక




రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను హననం చేసే కుయుక్తులు ఓ వైపు.. వాటిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న శక్తులు మరోవైపు ఈ రెండింటి పోరులో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనే అంశాలను పక్కన బెడితే ఈ రెంటిలో ఎవరు ఎటు నిలబడ్డారనేది కీలకం. గత లోక్‌సభ ఎన్నికల్లో నియంతృత్వ మోడీ సర్కారును గద్దె దించేందుకు ఏకమైన వివిధ పార్టీలు ఇండియా బ్లాక్‌గా ఏర్పడి పోరాడాయి. నయా ఫాసిజపు పోకడలున్న ఎన్డీయే కూటమిని అధికారం నుంచి దింపలేక పోయినా, దాని సీట్ల సంఖ్యను మాత్రం ఇండియా బ్లాక్ గణనీయంగా తగ్గించ గలిగింది. అదే విశ్వాసం, అదే నమ్మకంతో ఇప్పుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ బిడ్డ, తెలుగువాడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తమ కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా బ్లాక్ ప్రకటించింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన కొద్ది రోజులకే గత నెల 21న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి రాజీనామా చేయటం తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. అనారోగ్య సమస్యల వల్ల తాను పదవి నుంచి వైదొలుగుతున్నానని ధన్‌కర్ ప్రకటించినప్పటికీ అసలు కారణాలు వేరే ఉన్నాయనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారం పైనా, ఆయనపై రాజ్యసభలో ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపైనా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన కోసం తన ముందుకు వచ్చిన లేఖపైనా సభలో స్పందించటమే ఆయన కొంపముంచింది. వర్మ, యాదవ్‌లపై వచ్చిన అభిశంసనల తీర్మానాలకు సంబంధించి యాభై మంది సభ్యుల మద్దతుంటే ముందుకు వెళతానంటూ విస్పష్టంగా ప్రకటించటమే ధన్‌కర్‌కు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ రెండు తీర్మానాలను ప్రకటించిన వెంటనే ఆయన సభ నుంచి వెళ్లిపోవటం గమనార్హం. ఆ వెంటనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ధనకర్ ప్రకటించటం ఈ రెండు ఘటనల మధ్య ఏం జరిగిందనేది భారత రాజకీయాల్లో జరుగుతున్న విచిత్ర, విపత్కర పరిణామాలకు పరాకాష్ట. ఆ తర్వాత ధన్‌కర్ ఎక్కడున్నారో చెప్పాలంటూ శివసేన ఎంపీ సంజరు రౌత్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాయటం ధన్‌కర్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న తీరుకు నిదర్శనంగా చెప్పొచ్చు. భారత అత్యున్నత చట్ట సభ అయిన రాజ్యసభ అధ్యక్షుడికే ఇంతటి అవమానం జరిగిన క్రమంలో ఇక రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం మాటేమిటి? అసలు ఈ పదాలను మోడీ సర్కారు పరిగణనలోకి తీసుకుంటుందా? సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ, వాటిని మున్సిపాల్టీలకంటే అధ్వాన్నంగా మార్చిన బీజేపీ, దాని పరివారం నిధులివ్వాలని అడిగితే మేం చెప్పినట్టే నడుచుకోవాలి, మేం చెప్పిన పద్ధతుల్లోనే పథకాలను అమల్జేయాలి, లేదంటే మీకు ఒక్క పైసా కూడా ఇవ్వమంటూ రాష్ట్రాల మెడమీద కత్తి పెట్టటం అత్యంత దుర్మార్గం, రాజ్యాంగ విరుద్ధం. పొద్దున లేస్తే హిందూ మతం, హిందూ ధర్మం ప్రమాదంలో పడ్డాయంటూ ఊదర గొట్టే కాషాయ నేతలు ఈ దేశాన్ని రెండొందల ఏండ్లపాటు బ్రిటీష్ వారు, అంతకుముందు ఎంతోమంది ముస్లిం రాజులు పరిపాలించినప్పుడు కూడా ఆ మతం ప్రమాదంలో పడలేదనే విషయాన్ని అంగీకరిస్తారా? మరి ఇప్పుడు అసలైన హిందువునని చెప్పుకునే మోడీ హయాంలో హిందూ ధర్మం ప్రమాదంలో పడిందంటూ గగ్గోలు పెట్టటం దేనికి సంకేతం? నిత్యజీవిత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చి, పబ్బం గడుపుకోవాలన్నదే మోడీ ఎత్తుగడ. అందులో భాగంగా ఏం మాట్లాడేందుకైనా, ఏం చేయటానికైనా ఆయన పరివారం సిద్ధం.ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే వచ్చిన ఉప రాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు ఇండియా బ్లాక్‌కు ప్రతిష్టాత్మకం. దేశానికి, ప్రజలకు అత్యంత కీలకం. పార్లమెంటు, రాజకీయ విలువలు జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న వేళ కార్పొరేట్లు, మతోన్మాదుల గొలుసు కట్టు బంధపు విష కౌగిలిలో దేశం నలిగిపోతున్న ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకునేందుకు ఇండియా బ్లాక్ తన ప్రతినిధిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. 1988 నుంచి ఇప్పటిదాకా 37 ఏండ్లపాటు న్యాయవాద వృత్తిలో అపార అనుభవం గడించిన ఆయన్ను దేశ ఉపాధ్యక్షుడి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసుకోవటం ముదావహం. హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్ నుంచి సుప్రీంకోర్టు అదనపు న్యాయమూర్తి వరకు అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వెలువరించిన పలు తీర్పులు మానవ హక్కులు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు దోహదపడ్డాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు తెలుగు రాష్ట్రాలకు చిరపరిచితులైన ఆయనకు ఆత్మప్రబోధానుసారం ఓటేసి, గెలిపించటం తెలంగాణ, ఏపీలోని ఎంపీలందరి విద్యుక్త ధర్మం. ప్రజాస్వామిక హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు అది అత్యంత ఆవశ్యకం.

# 26 ఏళ్ల టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన 18 ఏళ్ల విద్యార్థి.

## వన్‌సైడ్ ప్రేమించాడు

**భోపాల్ ప్రజా స్వేచ్ఛ**

మధ్యప్రదేశ్ లో 18 ఏళ్ల విద్యార్థి.. 26 ఏళ్ల టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఈ ఘటనలో మహిళా టీచర్‌కు గాయాలు అయ్యాయి. నిందితుడిని సూర్యాంశ్ కొచార్‌గా గుర్తించారు. నర్సింగ్‌పూర్ జిల్లాలోని ఎక్సలెన్స్ స్కూల్‌లో అతను గతంలో చదువుకున్నాడు. మహిళ టీచర్ ఇచ్చిన ఫిర్యాదుతో కసి పెంచుకున్న విద్యార్థి ఆమెపై అటాక్ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం 3.30 నిమిషాలకు ఈ ఘటన జరిగింది. టీచర్ ఇంటికి వెళ్లిన నిందితుడు తనతో పాటు పెట్రోల్ బాటిల్ తీసుకెళ్లాడు. వార్నింగ్ ఇవ్వకుండానే లేడీ టీచర్‌పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. ఆ తర్వాత అక్కడ



నుంచి పరారీ అయ్యాడు. బాధితురాలికి 15 శాతం వరకు గాయాలు అయినట్లు తెలిసింది. జిల్లా ఆస్పత్రికి ఆమెను తరలించారు. మంట వల్ల గాయాలు తీవ్రంగా ఉన్నట్లు డాక్టర్లు చెప్పారు.నిందిత విద్యార్థి, టీచర్ మధ్య రెండేళ్ల పరిచయం ఉన్నది. అయితే సూర్యాంశ్ వన్‌సైడ్ ప్రేమను పెంచుకున్నాడు. ఆ స్టూడెంట్‌ను కొన్ని నెలల క్రితం స్కూల్ నుంచి తరిమేశారు. ప్రస్తుతం అతను మరో స్కూల్‌లో చదువుతున్నాడు. అయితే స్వాతంత్ర్య దినోత్సవం రోజున టీచర్ ధరించిన దుస్తులపై అభ్యంతరకర కామెంట్ చేశాడు. ఈ అంశంపై టీచర్ ఫిర్యాదు చేసింది. దీంతో పగ పట్టిన అతను పెట్రోల్ దాడికి ప్లాన్ చేశాడు. ఆ విద్యార్థిపై 124ఏ సెక్షన్ కింద కేసు బుక్ చేశారు. బాధితురాలి స్టేట్మెంట్ రికార్డు చేసి మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. డొంగర్‌గావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కళ్యాణ్‌పూర్ గ్రామం నుంచి ఆ విద్యార్థిని అరెస్టు చేశారు.

# పేదలపక్షపాతి...జస్టిస్ సుదర్శన్ రెడ్డి



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# మొగిలిపాకలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు


-బొడ్రాయి వద్ద యజ్ఞహోమాన్ని నిర్వహిస్తున్న గ్రామ నాయకులు



**ప్రజా స్వేచ్ఛ వలిగొండ**

మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి(నాభిశిల) మూడో వార్షిక మహోత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ భక్తులు బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహోమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను,పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అభయ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్ యాస అంజిరెడ్డి యాదవ సంఘం అధ్యక్షుడు మర్ల మల్లేశం నరసయ్య వెంకన్న పాపయ్య శ్రీశైలం రఘుపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నరసింహ ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్రాండ్ చాంపియన్ ట్రోఫీని దక్కించుకున్న వి.అభినవ్





**ప్రజా స్వేచ్ఛ ఎల్బీనగర్ ప్రతినిధి**

సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇండో నేపాల్ కరాటే చాంపియన్ షిప్ ఆధ్వర్యంలో జరిగిన కరాటే పోటీల్లో యొద్ద గోజురియో స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ విద్యార్థి వి.అభినవ్ గ్రాండ్ చాంపియన్ ట్రోఫీని సాధించాడు.వి.అభినవ్ కు గ్రాండ్ చాంపియన్ ట్రోఫీని కరాటే గ్రాండ్ మాస్టర్ జి.విఠల్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే పోటీల్లో తమ విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలను సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ చైర్మన్ బి.రాజేశ్వర్,రాష్ట్ర అధ్యక్షులు రాధేశ్యామ్ తివారీ, ప్రధాన కార్యదర్శి రఘు, మాస్టర్లు పి.రాము,డి.రాము, తీగల శ్రీనివాస్,కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబుని ఘనంగా సత్కరించిన శ్రీ శిరిడి సాయి టైలర్స్ యూనియన్



**ప్రజా స్వేచ్ఛ కాకినాడ జిల్లా జగ్గంపేట ఆగస్టు 20**

స్థానిక జీవీఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు జీను మణి బాబునుజగ్గంపేట శ్రీ శిరిడి సాయి టైలర్స్ యూనియన్ అధ్యక్షులు కింతాడ వెంకటరమణ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులందరూ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీను మణిబాబు మాట్లాడుతూ టైలర్ అసోసియేషన్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అసోసియేషన్ భవనం నిర్మించారని దానికి ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు. టైలర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఇల్లు లేని టైలర్స్ కు ఇళ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సహకారంతో ఏర్పాటు చేయించాలని జీను మణి బాబును కోరారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సింగవరపు శ్రీనివాస్ (t4 టైలర్) సెక్రెటరీ కేసు బోయిన నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ నీలపల్లి వాసు, గౌరవ అధ్యక్షులు వాకా నాగిరెడ్డి, బొడ్డు కొండ శ్రీను జిల్లా వైస్ ప్రెసిడెంట్, ఆది మూలం ప్రసాద్, తుమ్మల కిషోర్, జీలం అప్పారావు, సుధా కృష్ణ, కాము సురేష్, ఏ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సామర్థ్యాలను అభివృద్ధికి మేళాలు దోహదపడాలి

## ప్రవీణ్ కుమార్ డీఈవో మహబూబ్నగర్

**ప్రజా స్వేచ్ఛ వనపర్తి.**

అడ్డాకుల మండల కేంద్రంలో, బుధవారం నాడు జరిగిన బోధనాభ్యసన సామాగ్రి మేళకు, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. విద్యార్థులలో కనీస సామర్థ్యాలను సాధించి గుణాత్మక విద్యను అందించాలని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సృజనాత్మకతను గుర్తించాలని నేటి బాలలే రేపటి పౌరులని, వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలని అన్ని రంగాలలో రాణించేటట్లు కృషి చేయాలని కోరారు. మండల పరిధిలో ఉన్న 23



ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. ఎంఈఓ వి.కురుమూర్తి మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో, నిబద్ధతతో పనిచేస్తున్నారని వారందరినీ పేరుపేరునా అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ శేఖర్, ఏంఈఓ కురుమూర్తి, కాంప్లెక్ హెచ్ఎం. జి.జ్యోతి, ప్రధాన ఉపాధ్యాయులు రామలింగం ప్రకాష్ , ఫయాజుద్దీన్ , స్ట్రాంగ్ టీచర్ దండు రాఘవ సిఆర్పి చెన్నయ్య, ఐఇఆర్పి కోఆర్డినేటర్ శివశంకర్ అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. వెంకటేష్, టిటియు జుర్రు నారాయణ, బిటిఎఫ్ బాలశంకర్, పిఆర్టియు శ్రీధర్ గౌడ్, టిపియుఎస్ రమేష్, ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు రాఘవ, లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, రాములు, నాగమద్దిలేటి, సంపత్, శివకుమార్, మండల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి మండలంలో కూలిన ఇండ్ల ను పరిశీలన

-అకాల వర్షాల వల్ల కూలిన ఇండ్లు.

-డాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పెద్దమందడి మండలం, మోజర్ల గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను బుధవారం స్వయంగా పరిశీలించిన డాక్టర్.జి.చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.ఈ సందర్భంగా డాక్టర్.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూవనపర్తి జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో ఇల్లు కూలిన కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం అదృష్టం.గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో,మండల పరిధిలోని,జంగమయ్య పల్లె గ్రామానికి చెందిన బోయ అంజయ్య, దొడగుంటపల్లి గ్రామానికి చెందిన



మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి,మోజర్ల గ్రామంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్,వాళ్ల ఇల్లు కూలిపోయిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని ఇల్లు కూలిన బోయ అంజయ్య,సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి,గట్టు దయాకర్ వాళ్ల కు ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వ రెవిన్యూ అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరఫున రావాల్సిన సహాయని ఇండ్లు కూలిన వారికి అందజేయాలని సూచించారు.పెద్దమందడి మండల ఎంపీడీవో తో మాట్లాడి,శిథిల అవస్థలో ఉన్న ఇండ్లకు,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సూచించారు కార్యక్రమంలో టీపీసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెద్దమందడి బీసీ సెల్ అధ్యక్షుడు రఘు,సీనియర్ నాయకులు బాల్ చందర్, రాఘవేంద్ర రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు రాజీవ్ గొప్ప స్ఫూర్తి

రాహుల్ ప్రధానైతే 21 ఏండ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే హక్కు

రాజీవ్‌గాంధీ జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి-



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**

దేశ యువతకు రాజీవ్‌గాంధీ గొప్ప స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు. దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన తన ప్రాణాలర్పించారని గుర్తు చేశారు. పారదర్శక పరిపాలన అందించేందుకు సాంకేతికతను జోడించాలంటూ ముందుగానే ఆయన ఆలోచన చేశారని తెలిపారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం కల్పించారని కొనియాడారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేసుకుని 21 ఏండ్లు నిండిన వారు శాసనసభకు పోటీ చేసేలా చట్టాన్ని సవరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆ కలలన్నీ సాకారం కావాలంటే దేశానికి ఆయన ప్రధాని కావాలని సీఎం ఆకాంక్షించారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం వద్ద రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి పుష్పాంజలి ఘటించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లను కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటర్‌ను ఆయన దేశానికి పరిచయం చేశారని గుర్తు చేశారు. టెలికాం రంగంలో ఆయన విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. ఆయన స్ఫూర్తితోనే ఆనాడు హైదరాబాద్‌లో హైటెక్ సిటీకి పునాది పడిందని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకెళతామన్నారు. సంక్షేమం, అభివృద్ధితోపాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామని తెలిపారు. రాజీవ్‌గాంధీ స్ఫూర్తితో రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే వరకు విశ్రమించబోమని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మెన్లు, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

# విద్యుత్ ప్రమాదపు మృతుల కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి : వి హెచ్ పి

-క్షతగాత్రులకు రూ "25 లక్షలు ఇవ్వాలి
-బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
-నిర్లక్ష్యపు అధికారులను సస్పెండ్ చేయాలి
-టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూకీ అలీ బాధ్యత రహిత ప్రకటనలు మానుకోవాలి

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్
విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురై చనిపోయిన యువకుల కుటుంబాలకు 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు.ఇటీవల శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా రామంతపూర్ లో నిర్వహించిన శోభాయాత్ర లో విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు చనిపోవడం,పదుల సంఖ్యలో క్షతగాత్రులు కావడంఅదేవిధంగా వినాయక విగ్రహాలను మండపాలకు తీసుకువెళ్లే క్రమంలో విద్యుత్ తగిలి హైదరాబాద్ బాలాపూర్ పరిధిలో మరియు కామారెడ్డి జిల్లా పరిధిలో ముగ్గురు యువకులు చనిపోవడం తీవ్ర బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన బుధవారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి హిందూ యువకులు పిట్టల్లా రాలిపోతుండటం విశ్వహిందూ పరిషత్



తట్టుకోలేకపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నాసీరకపు విద్యుత్తు తీగలు అమర్చడం,అదేవిధంగా చేతికి అంది ఎత్తులో ప్రమాదపు గంటికలు మోగించే విధంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయకపోవడం కారణంగానే ఈ ప్రమాదం సంభవించిందని రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, కాబట్టి ఒక్కో బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించి, ఆ కుటుంబంలో ఓ యువకుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే టీజీఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఆలీ ఫరూకి బాధ్యతారహితంగా మాట్లాడటం సరికాదని హెచ్చరించారు. జరిగిన ప్రమాదాన్ని చిన్నదిగా చేసే ప్రయత్నం చేయడం హిందూ సమాజాన్ని చులకన చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాసీరకపు తీగలు అమర్చి,వేలాడుతున్న తీగలను సరి చేయని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించాలని,హిందువుల పండుగలపై చిన్నచూపు చూపడం ఏమాత్రం సరికాదని తీవ్రస్థాయిలో ఆయన హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో హిందువుల పండుగలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ప్రస్తుతం వినాయక నవరాత్రి ఉత్సవాలు,దసరా నవరాత్రి వేడుకలు,దీపావళి,బతుకమ్మ సంబరాలు రానున్నాయని చెప్పారు.ఈ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

# వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే జిఎంఆర్



ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి
పటాన్చెరు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని నీటిపారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు చెరువుల పరిస్థితిని తెలుసుకుంటూ. ఇందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా చెరువుల పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 390 చెరువులు ఉండగా..80 చెరువులు అలుగులు పారుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురియనున్న నేపథ్యంలో చెరువు కట్టల పటిష్టతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. అకస్మాత్తుగా చెరువు కట్టలు తెగిపోయే పరిస్థితులు ఏర్పడితే వెంటనే మూసివేసేలా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలన్నారు. రెవెన్యూ,. పంచాయతి రాజ్, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. అతి త్వరలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు .ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, డి ఈ రామస్వామి ఏఈ లు పాల్గొన్నారు

# ఉన్న కమిటీకి తెలియకుండా ఆలయ అభివృద్ధి కమిటీ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై పి ఎస్ లో పిర్యాదు..

**శేరిలింగంపల్లి ప్రజా స్వేచ్ఛ**
శేరిలింగంపల్లినియోజకవర్గంలో గల మియాపూర్-మక్త మహబూబ్ పేట్ మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం ఆలయాకమిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ : ( 548/2023 ) ఉన్న తరువాత కూడా ఆలయాన్ని నిర్మించిన తనకు మరియు కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దురుద్వేశం తో అక్రమంగా కొంతమంది ఆలయ అభివృద్ధి కమిటీ పేరుతో సమావేశం ఏర్పాటు చేయడం పై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని మియాపూర్ పోలీస్ స్టేషన్ లో అధికారులకు పిర్యాదు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం మియాపూర్, ఆలయాకమిటీ ( 548/2023 ) ఉన్న తరువాత కూడా మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయాన్ని నాసొంత నిధులతో నిర్మాణం చేసిన తనకు మరియు కమిటీ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా కొంతమంది ఆలయ అభివృద్ధి కమిటీ అంటు ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేయడం పట్ల పిర్యాదు చేసినట్లు రాచమల్ల క్రిష్ణ గౌడ్ తెలిపారు. మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం అభివృద్ధి కమిటీ అంటు వేసిన కొంతమంది సభ్యులే ( మియాపూర్ బస్ బాడీ వద్ద గల ( కనకదుర్గ కాళిమాత



ఆలయ కమిటీ ) లో కూడా అనేక వివాదాలకు కారణం అవుతున్నారని, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా హుండీలు తీయడం, భక్తుల వద్ద పెద్ద మొత్తంలో విరాళలను సేకరించి కమిటకి సమాచారంఇవ్వకపోవడంతో, కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ : ( 88/2022 ) అధ్యక్షుడిని అయిన నేను ప్రశ్నించడం జరిగిందిన్నారు.ఇదే కాకా మాణిక్ రావు అనే వ్యక్తి కూడా ఈ వ్యక్తుల పై మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో ప్రస్తుతం వారిపై విచారణ జరుగుతుందనీ తెలిపారు.కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కూడా **తేదీ** :- 14-08-2025 రోజున ఆలయ వివాదాల పై మియాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందనీ పేర్కొన్నారు. కనకదుర్గ కాళిమాత ఆలయ కమిటీ మరియు మాణిక్ రావు ఇచ్చిన పిర్యాదు పై విచారణ జరుగుతున్న సమయంలో కనకదుర్గ కాళిమాత ఆలయం లో అక్రమాలకు పాల్పడ్డ కొందరు ఉదేశ్యపూర్వకంగా అమాయకులైన మక్త మహబూబ్ పేట్ గ్రామస్తులను తప్పుదారి పట్టించి , మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం నిర్మించిన తనకు మరియు కమిటీ సభ్యులకు తెలియకుండా ఇది వరకే రిజిస్ట్రేషన్ అయి ఉన్న మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం మియాపూర్, ఆలయాకమిటీ రిజిస్ట్రేషన్ నెంబర్ :- ( 548/2023 ) ని కాదని, కొంతమంది మక్త మీదికుంట కట్ట మైసమ్మ దేవాలయం ఆలయ అభివృద్ధి కమిటీ అంటు సమావేశం ఏర్పాటు చేసిన వ్యక్తుల పై విచారణ జరిపి చట్టరీత్యా చేర్యలు తీసుకోవలని అధికారులను కోరినట్లు తెలిపారు. రెండు దేవాలయాల్లో అక్రమాలకు పాల్పడుతున్న కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతన్నారు. కావున పై తెలిపిన రెండు దేవాలయాల్లోనీ సమస్యల పై తక్షణం విచారణ జరపాలని, అందుకు సంబంధించిన పూర్తి ఆధారాలను జత చేసినట్లు, చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహనీయుడు


-సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ నీలం మధు ముదిరాజ్
-చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ప్రజా స్వేచ్ఛ పటాన్ చేరు ప్రతినిధి
భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అభివృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్ లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతమన్నారు. భారత దేశ అభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివృద్ధి లో మేటిగా నిలిపేందుకు కృషి చేస్తున్నాడన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

దేశ యువతకు రాజీవ్ గాంధీ ఒక స్ఫూర్తి



**ప్రజా స్వేచ్ఛ**
**రామన్నపేట ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ చౌక్ దగ్గర ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ఆరవ ప్రధానమంత్రిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతి చిన్న వయసు వారని దేశంలో కంప్యూటరైజేషన్, టెలి కమ్యూనికేషన్స్ విప్లవం ఘణత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు
భారతదేశానికి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు రాజీవ్ గాంధీ అని ఆయన దేశానికీ చేసిన సేవలు మరువలేనివని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదాసు పృథ్వీరాజ్,మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్, మొహమ్మద్ రెహాన్,మొహమ్మద్ అక్రం,సాల్వేర్ లింగం,కొత్తపెల్లి అబ్రహం కుమార్,గురజాల అంజిరెడ్డి,కోట సుధాకర్,కేశవ దాస్ వెంకటేశం,ఆముద లక్ష్మణ్, మహబూబ్ అలీ,కె అనంత కుమార్,గురుకు శివ,మేడిశంకరయ్య,గొలుసుల ప్రసాద్,మోటే రమేష్,పెద్ద గోని వెంకటేశం,ఎండి కరీం,మీర్జా ఖదీర్,మహమ్మద్ రిజ్వాన్,మోటె మహేష్,ఎండి అజార్,రవీందర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు,వరదలపై అప్రమత్తంగా ఉండండి

మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ సూచన

**ప్రజా స్వేచ్ఛ**
**మెదక్ జిల్లా**
వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ప్రస్తుతం జిల్లా ఎల్లో అలర్ట్ లో ఉందని, ఎలాంటి అత్యవసర పరిస్థితులకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.జిల్లాలో జరుగుతున్న వర్షాలు, వరదల వల్ల కొన్ని ప్రాంతాల్లో నష్టం వాటిల్లిందని, వాటిపై తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు.బుధవారం కలెక్టర్ అల్లాదుర్గ్ మండలాన్ని సందర్శించారు. మండల కేంద్రంలోని బట్టికుంట చెరువు కట్ట తెగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం చిల్వర్ గ్రామంలో చెరువు కట్టను ఎంఆర్ఓ, ఇరిగేషన్ అధికారులతో కలిసి తనిఖీ చేసి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మెదక్ జిల్లాలో



గత కొద్ది రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు నమోదయ్యాయి. వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు చేరింది. అలాంటి ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ తగిన చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.అల్లాదుర్గ్ మండలంలో వర్షపాత వివరాలు, వరద ప్రవాహం కారణంగా కోతకు గురైన రోడ్ల పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం జిల్లా ఆరెంజ్ అలర్ట్లో ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెరువులు నిండిపోవడంతో అలుగుపారిన నీరు ఇండ్లలోకి



ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నామని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు.వర్షాలకు రోడ్ల కోతకు గురైన చోట్ల ఇసుకబస్తాలు సిద్ధంగా ఉంచి, అవసరమైన చోట్ల ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు. లో-లైన్ కాజ్వేల్లో పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రయాణాలు చేయకుండా పోలీసు పహారాతో ప్రజలను దారి మళ్లించాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిజినెస్

# చిన్న కార్లు చౌక

న్యూఢిల్లీ, ఆగస్టు

చిన్న కార్ల ధరలు మరింత తగ్గనున్నాయి. కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించేయోచనలో కేంద్ర ప్రభుత్వం ఉండటమే ఇందుకు కారణమని హెచ్‌ఎస్‌బీసీ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఈ నిర్ణయంతో చిన్నకార్లతోపాటు పలు కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనున్నాయని పేర్కొంది. ప్రస్తుతం ప్యాసింజర్ వాహనాలపై 28 శాతంతోపాటు అదనంగా సెస్‌ను విధిస్తున్నారు. ఈ జీఎస్టీ తగ్గించడంతో చిన్న కార్ల ధరలు 8 శాతం వరకు తగ్గనుండగా, లగ్జరీ కార్లు 3-5 శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నదని పేర్కొంది. దీంతో కేంద్ర ప్రభుత్వం 4-5 బిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోనున్నది.







## బేసిక్ ఐఫోన్ 18 మోడల్ వచ్చే ఏడాది రిలీజ్ కావడం లేదు.. ఎందుకంటే




**న్యూఢిల్లీ**

యాపిల్ సంస్థ ప్రతి ఏడాది ఐఫోన్ మోడళ్లను రిలీజ్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే వచ్చే ఏడాది ఐఫోన్ 18 (iPhone 18)మోడల్‌ను రిలీజ్ చేయడం లేదని తెలిసింది. ఐఫోన్ 18 బేసిక్ వర్షన్ ఐఫోన్‌ను 2027లో రిలీజ్ చేయనున్నట్లు ఓ నివేదిక ద్వారా వెల్లడైంది. సెప్టెంబర్ 2026లో ఐఫోన్ 18 బేసిక్ మోడల్ రిలీజ్ కావడం లేదని యాపిల్ కంపెనీ తన భాగస్వామ్య కంపెనీలకు చెప్పింది. వచ్చే ఏడాది హయ్యర్ ఎండ్ మోడల్స్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ కంపెనీ వెల్లడించింది. స్టాండర్డ్ ఐఫోన్ 18, ఎంట్రీ లెవల్ ఐఫోన్ 18ఈ మోడల్స్ మాత్రం 2027 తొలి అర్ధభాగంలో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సెప్టెంబర్ 2026లో ఫోల్డబుల్ ఐఫోన్‌ను యాపిల్ కంపెనీ లాంచ్ చేయాలని భావిస్తున్నట్లు ఓ నివేదిక ద్వారా తెలిసింది. దీనితో పాటు ఐఫోన్ 18 ఎయిర్, ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రోమ్యాక్స్ రిలీజ్ అవుతాయి. కేవలం ప్రీమియం మోడళ్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. అయితే బేస్, ఎంట్రీ లెవల్ వర్షన్స్ మాత్రం మరో ఆరు నెలల తర్వాత రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఫోల్డబుల్ ఐఫోన్, ఐఫోన్ 18 ప్రో మోడల్స్ వచ్చే ఏడాది రెండో భాగంలో రిలీజ్ కానున్నట్లు టెక్ విశ్లేషకుడు మింగ్ చి కూవో పేర్కొన్న విషయం తెలిసిందే. ఇక స్టాండర్డ్ ఐఫోన్ 18, ఐఫోన్ 18ఈ మోడళ్లు మాత్రం 2027లో రిలీజ్ అవుతాయన్నారు.

## తులంపై భారీగా తగ్గిన బంగారం ధర.. ఏపీ, తెలంగాణలో ఎంతంటే..

బంగారం ధరలు దిగి వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న పసిడి ధరలకు.. గత ఐదారు రోజుల నుంచి క్రమంగా దిగి వస్తోంది. ఎంత తగ్గిన ప్రస్తుతం తులం బంగారం కోనాలంటే లక్ష రూపాయలు పెట్టుకోవాల్సిందే. ఒకప్పుడు 90 వేల వరకు ఉన్న బంగారం ధర.. ప్రస్తుతం లక్ష రూపాయలు దాటేసింది. అయితే నిన్నటితో పోల్చుకుంటే తాజాగా ఆగస్ట్ 20వ తేదీని తులం బంగారం ధరపై రూ.430 వరకు దిగి వచ్చింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 92,340 ఉంది. ఇక 18 గ్రాముల బంగారం ధర 75,550 రూపాయలు ఉంది. ఇక వెండి విషయానికొస్తే దీని ధర కూడా అతి స్వల్పంగా తగ్గింది. ప్రస్తుతం కిలో సిల్వర్ ధర 1,15,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో తులం ధర ఎంత ఉందో




తెలుసుకుందాం. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. గోల్డ్‌కు సంబంధించిన వెబ్‌సైట్ల ద్వారా అందిన సమాచారం ప్రకారమే ధరలను అందిస్తున్నాము. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.

1. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
2. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,00,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
3. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,890 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,490 రూపాయలు ఉంది.
4. విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
5. కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
6. బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
7. కేరళలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.
8. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 10,0,740 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల ధర 92,340 రూపాయలు ఉంది.

# స్పోర్ట్స్

## ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు.. అసంతృప్తిని వ్యక్తం చేసిన అభిషేక్ నాయర్

వచ్చే నెలలో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చోటు కల్పించకపోవడంపై అందరినీ ఆశ్చర్యపరిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో సత్తా చాటిన, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించిన అయ్యర్‌కు 15 మంది సభ్యుల జట్టులోనే కాకుండా, ఐదుగురు స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో కూడా చోటు దక్కలేదు. దాంతో సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే బీసీసీఐ నిర్ణయంపై టీమిండియా మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాడు. 'శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్ ఆటగాడు కనీసం రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా ఎలా లేడో నాకు అర్థం కావడం లేదు. అతడిని 20 మందితో కూడిన జట్టులో ఎందుకు తీసుకోలేదో



తెలియడం లేదు. ఈ నిర్ణయం అతనికి జట్టులో ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనే స్పష్టమైన సంకేతం ఇస్తుంది' అని పేర్కొన్నాడు. సెలక్షన్ అనేది కేవలం ఆటగాడి ప్రతిభను మాత్రమే కాకుండా, కొంతమంది వ్యక్తుల ఇష్టాలకు ఆధారపడి ఉండవచ్చని నాయర్ వ్యాఖ్యానించాడు. అయితే, జట్టులో చోటు కల్పించకపోవడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ స్పందించారు. 'శ్రేయస్ తప్పేమీ లేదు. తాము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుతానికి అతను తన అవకాశం కోసం ఎదురు చూడాల్సిందే' అని కామెంట్ చేశాడు. అలాగే, అభిషేక్ శర్మ బౌలింగ్ చేయగల సామర్థ్యం ఉన్న ఆటగాడు కావడంతో యశస్వి జైస్వాల్ వంటి ఆటగాడిని పక్కన పెట్టడం అనివార్యమైందని అగార్కర్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 17 మ్యాచ్‌లలో 175.07 స్ట్రయిక్ రేట్‌తో 604 పరుగులు చేసి, అత్యధిక స్కోరర్ చేసిన ఆరో ప్లేయర్‌గా నిలిచాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆటగాడిని కీలకమైన టోర్నమెంట్‌కు ఎంపిక చేయకపోవడంపై క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## చిక్కుల్లో పాకిస్తాన్ మాజీ కెప్టెన్..


వసిం అక్రమ్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు..



పాకిస్తాన్ మాజీ కెప్టెన్ వసిం అక్రమ్ చిక్కుల్లో పడ్డాడు. గ్యాంబ్లింగ్, బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌కు ప్రచారం చేస్తున్న మాజీ బౌలర్‌పై సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశారు. జూదం, బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న అక్రమ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముహమ్మద్ ఫైజ్ లాహోర్‌లోని నేషన్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి ఫిర్యాదు చేశాడు. విదేశీ బెట్టింగ్ యాప్ 'బాజీ'తో అక్రమ్‌కు సంబంధం ఉందని ఫైజ్ ఆరోపించారు. పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ ఈ బెట్టింగ్ యాప్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ అయిన పోస్టర్, వీడియో క్లిప్‌లో వసీం అక్రమ్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌కు మద్దతు తెలుస్తోందని.. ఇది యాప్‌పై సాధారణ ప్రజల్లో ఆసక్తిని పెంచిందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ క్రైమ్స్ యాక్ట్ 2016 కింద అక్రమ్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫైజ్ సైబర్ క్రైమ్ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశాడు. ఇదిలా ఉండగా.. భారత్‌లో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన పలువురు సెలబ్రిటీలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నిస్తున్నది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన అనేక కేసులను ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. చాలామంది పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడం, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆ యాప్‌కు సంబంధించిన ప్రకటనల్లో పాల్గొన్న వ్యక్తులు, ముఖ్యంగా సినీతారలు, క్రికెటర్లపై ఈడీ చర్యలు చేపడుతున్నది. ఈ కేసులో ఈడీ చాలా మంది నటీనటులు, ప్లేయర్స్‌ను ప్రశ్నించింది. ఈ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్ ప్రజల నుంచి డబ్బును దోచుకుంటున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లు తమను తాము నాలెడ్జ్ ఆధారిత గేమింగ్‌గా చూపించుకుంటాయని, కానీ నకిలీ అల్గారిథమ్‌ల ద్వారా అక్రమ బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తాయని దర్యాప్తులో వెల్లడైంది.

## యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై స్పందించిన ధనశ్రీవర్మ..!

టీమిండియా క్రికెటర్ యజ్వేంద్ర చాహల్‌తో విడాకులపై ఆయన మాజీ భార్య, ప్రముఖ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ తొలిసారిగా స్పందించారు. విడాకుల సమయంలో కోర్టులో ఎదుర్కొన్న మానసిక వేదనను, ఆ తర్వాత జరిగిన టీ-షర్ట్ వివాదాన్ని ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కోర్టులో తీర్పు వెలువరించే సమయంలో ఆమె తన భావోద్వేగాలను కంట్రోల్ చేయలేక, అందరితో కలిసి కన్నీళ్లు పెట్టుకున్నట్లు ఆమె తెలిపారు. మంగళవారం 'హ్యూమన్స్ ఆఫ్ బాంబే' పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడింది. 'విడాకుల రోజున మేమిద్దరం కూడా మానసికంగా సిద్ధమయ్యే ప్రయత్నం చేసాం. కానీ, తీర్పు ఇవ్వబోతున్నప్పుడు, నా భావోద్వేగాలను అదుపు చేయలేకపోయాను. ఆ క్షణంలో నేను ఎంత బాధపడుతానో చెప్పలేక ఒక రకంగా ఏడ్చేశాను. ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు' అని చెప్పింది. విడాకుల సమయంలో చాహల్ ధరించిన 'బీ యువర్ ఓన్ షుగర్ డాడీ' అని రాసి ఉన్న టీ-షర్ట్ పెద్ద వివాదాన్ని రేపింది. దీనిపై ధనశ్రీ స్పందిస్తూ 'ఈ విషయంలో ప్రజలు నన్నే




నిందిస్తారని మేం ముందే ఊహించాం. టీ-షర్ట్ గురించి తెలిసేలోపే.. నాపై నిందలు మోపుతారనే అభిప్రాయం ఏర్పడింది' అని తెలిపింది. కోర్టు నుంచి బయటకు వచ్చిన తర్వాత చాహల్ టీ-షర్ట్‌కి సంబంధించిన వీడియోలను చూసి ఆమె ఆశ్చర్యపోయానని చెబుతూ.. 'అరే, వాట్సాప్‌లో చెప్పొచ్చు కదా! అలా ఎందుకు వేసుకున్నాడో?' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాలను ఎంతో పరిపక్వతతో చూసుకోవాలని భావించానని అన్నారు. 'ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనే భావనతోనే అలా స్పందించాను' అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పరిస్థితిని వివరిస్తూ 'మహిళగా, బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ మినహాయించుకొని జీవనం సాగించాలని మనం నేర్చుకుంటాం. మన తల్లులు ఎంతో గౌరవంగా ఆ మాటలు చెప్పినట్లయితే, అది నిజమే' అని తెలిపారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు, తన భర్త చాహల్‌కు తాను అండగా నిలిచానని, చిన్న చిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు అతనితో అంగీకారంగా ఉంటూ ఎప్పుడూ కృషి చేశానని ధనశ్రీ గుర్తు చేసుకున్నారు. చాహల్, ధనశ్రీ వర్మ 2020లో వివాహం చేసుకున్న తర్వాత ఐదేళ్ల వివాహ బంధం ముగియడంతో ఈ విడాకులు తీసుకున్న విషయం ఇటీవల వార్తల్లో నిలిచింది.



# కేక పెట్టించిన గ్లామరస్ బ్యూటీ నేహా శెట్టి

సోషల్ మీడియాలో ఒక్కసారిగా సెగలు పుట్టిస్తుంది క్రేజీ హీరోయిన్ నేహా శెట్టి. ఈ ముద్దుగుమ్మ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. తాజాగా నేహా షేర్ చేసిన ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ఆమె పోస్టులకు క్రేజీగా కామెంట్స్ చేస్తున్నారు.సిద్దు జొన్నలగడ్డ సరసన డీజే టిల్లు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డమ్ సంపాదించుకుంది నేహా శెట్టి. ఈ సినిమాలో మోడ్రన్ లుక్స్ తో కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. ఈ మూవీ తర్వాత ఈ అమ్మడు క్రేజ్ మారిపోయింది. ఎక్కడ చూసినా ఈ చిన్నది పేరే వినిపించింది. తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంది. తెలుగులోనే కాకుండా కన్నడ ఇండస్ట్రీలోనూ వరుస సినిమాల్లో నటిస్తుంది. డీజే టిల్లు సినిమా ఈ బ్యూటీకి వరుసగా ఆఫర్స్ తెచ్చిపెట్టింది. అయితే కొన్నాళ్లుగా టాలీవుడ్ లో సైలెంట్ అయింది నేహా శెట్టి. డీజే టిల్లు తర్వాత ఒకటిరెండు చిత్రాల్లో కనిపించిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు మత్రం ఒక్క సినిమా సైతం ప్రకటించలేదు. కేవలం కన్నడలోనే సినిమాలు చేస్తుంది. తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది ఈ భామ. కానీ సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. అలాగే ఏదోక క్రేజీ పిక్ షేర్ చేస్తూ ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి.




# పవన్ కల్యాణ్ అభిమానులకు సర్‌ప్రైజ్..


## తమ్ముడు రీరిలీజ్ పుట్టినరోజున కాదు..!

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలను పూర్తి చేసే పనిలో ఉన్నాడని తెలిసిందే. అభిమానులకు ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ వారిలో జోష్ నింపుతున్నాడు. పవన్ కల్యాణ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది ల్యాండ్ మార్క్ సినిమాగా నిలుస్తుంది తమ్ముడు. సెప్టెంబర్ 2న పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా హిట్ సినిమాలైన తమ్ముడు, జల్సా థియేటర్లలో గ్రాండ్‌గా రీరిలీజ్ అవుతున్నాయని తెలిసిందే. వీటిలో మొదట తమ్ముడు సెప్టెంబర్ 2న రీరిలీజ్‌కు సిద్ధమైంది.అయితే ఎవరూ ఊహించని విధంగా అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. తమ్ముడు రెండు రోజుల ముందుగానే అంటే ఆగస్టు 30నే థియేటర్లలో సందడి చేయనుంది. ఈ లెక్కన తమ్ముడు కోసం చాలా ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న అభిమానులకు మరో రెండు రోజులు కలిసొచ్చాయన్నమాట. తాజా అప్‌డేట్ ఇక ఇప్పటి నుంచే ఆ రోజు ఎప్పుడొస్తుందా అని అభిమానులు లెక్కపెట్టుకుంటున్నారట. పీఏ అరుణ్ ప్రసాద్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రానికి రమణ గోగుల మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశాడు. బూరుగుపల్లి శివరామకృష్ణ నిర్మించిన ఈ చిత్రంలో ప్రీతి జంగియాని, అదితీ గోవిత్రికర్, అచ్యుత్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తమ్ముడు సాంగ్స్ మ్యూజిక్ లవర్స్ ఆల్ టైం ఫేవరేట్ హిట్ లిస్టులో ఉంటాయని తెలిసిందే.

# పొట్టి అంటూ ఏడిపించే వారు..

## షాకింగ్ విషయం చెప్పిన యంగ్ బ్యూటీ ఇవానా

లేటెస్ట్ సెన్సేషన్ ఇవానా.. ఈ ముద్దుగుమ్మ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా మారింది. తమిళ్ లో లవ్ టుడే సినిమాతో పరిచయం అయ్యింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యి మంచి హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత ఇవానా రీసెంట్ గా సింగిల్ సినిమా చేసింది.శ్రీవిష్ణు హీరోగా నటించిన సింగిల్ సినిమా రీసెంట్ గా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో ఇవానా తన అందంతో పాటు నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమా సక్సెస్ ను ఎంజాయ్ చేస్తుంది ఇవానా. ఇక ఇప్పుడు ఈ చిన్నదానికి తెలుగులో క్రేజీ ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. ఇదిలా ఉంటేగతంలో ఓ ఇంటర్వ్యూలో ఇవానా మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేసింది. చిన్నతనంలో హైట్ విషయంలో చాలా మంది ఏడిపించేవారు అని తెలిపింది. చిన్నప్పుడు నేను హైట్ తక్కువగా ఉండటంతో చాలా అవమానాలు, రిజక్షన్స్ ఎదుర్కొన్నా. స్కూల్‌లో నన్ను ఫ్రెండ్స్ 'పొట్టి' అని ఏడిపించేవారు అని తెలిపింది.వాళ్ల మాటలు చాలా బాధపెట్టేవి దాంతో నేను చదువు పై పెద్దగా దృష్టి పెట్టలేకపోయాను అని తెలిపింది. ఇక చిన్న వయసునుంచే సినిమాల పై ఇంట్రెస్ట్ ఉండేది అని చెప్పుకొచ్చింది. ఇవానాకు తెలుగులో 'హ్యాపీడేస్' అంటే చాలా ఇష్టమట. ఈ సినిమా సాంగ్స్ తన ఫేవరెట్ అని తెలిపింది అని చెప్పుకొచ్చింది.. అలాగే ఫేవరెట్ హీరో అల్లు అర్జున్.ఇక ఈ చిన్నదనికి ఇప్పుడు వరుసగా అవకాశాలు అందుకుంటుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది తన ఫొటోలతో ఆకట్టుకుంటుంది అందాల తార.



# నల్ల చీరలో కుర్రాళ్ళ గుండె గుల్ల చేస్తున్న నివేదా పేతురాజ్..

మోడల్ గా కెరీర్ ప్రారంభించిన నివేదా పేతురాజ్ ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. ఈ చిన్నది 2016లో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. ఈ క్రమంలోనే.. తమిళ, తెలుగు చిత్రాలలో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.ఒరు నాల్ కూతు (2016) అనే తమిళ చిత్రంతో నివేదా పేతురాజ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత తెలుగులో మెంటల్ మదిలో చిత్రంతో అరంగ్రేట్రం చేసింది. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.ఆతర్వాత వరుసగా తెలుగులో నటించింది. సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన చిత్రలహరి సినిమాలో సెకండ్ హీరోయిన్ గా చేసింది. బ్రోచేవారెవరురా, అల వైకుంఠపురములో, బ్లడీ మేరీ, విరాట పర్వం ,దాస్ కా ధమ్కీ నటించింది.విశ్వక్ సేన్ హీరోగా నటించిన దాస్ కా ధమ్కీ సినిమాలో నటనతో పాటు తన అందంతో ఆకట్టుకుంది ఈ బ్యూటీ. ఇక రీసెంట్ గా పరువు అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ చిన్నది. ఓటీటీలో రిలీజ్ అయిన ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో నివేదా పేతురాజ్ మాట్లాడుతూ.. ఆస్కతికర వ్యాఖ్యలు చేసింది. ఈ రోజుల్లో అందరూ లవ్ చేయడం లేదా డేటింగ్ చేస్తున్నారు. చాలా మంది సింగిల్ గా ఉండటానికి భయపడుతున్నారు అని తెలిపింది. అలాగే అమ్మాయిలు డేటింగ్ చేసే ముందు ఆ అబ్బాయి గురించి బాగా తెలుసుకోవాలి. ముందు ఫ్రెండ్షిప్ చేసి ఆ తర్వాత డేటింగ్ చేయాలి అని చెప్పుకొచ్చింది.

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి



నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా రూపొందుతున్న చిత్రం 'గుర్రం పాపిరెడ్డి'. డార్క్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మురళీమనోహర్ దర్శకుడు. వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్(బాబీ) నిర్మాతలు. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది.ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమా నుంచి ఓ లిరికల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' అంటూ సాగే ఈ పాటను సురేష్ గంగుల రాయగా, కృష్ణ సౌరభ్ స్వరపరిచారు. లక్ష్మిమేఘన, ఎంసీ చేతన్ ఆలపించారు. హీరో పాత్రను ఉత్తేజపరిచేలా ఈ పాట సాగింది. బ్రహ్మానందం, యోగిబాబు, ప్రభాస్‌శ్రీను తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: అర్జున్ రాజా, సమర్పణ: డా.సంధ్య గోలీ.



Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492